APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 07-02-2025 | సంపుటి : 15 | సంచిక : 201 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలి 2లో



మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని కోరిన పోలీసులు 2లో

## కాంగ్రెస్‌లో తీన్మార్ బీసీ చిచ్చు

- పార్టీకి గుడ్ బై?
- కులగణన నివేదికంతా తప్పులతడకంటున్న మల్లన్న
- తాజాగా కులగణన సర్వే రిపోర్టును తీన్మార్ తగలబెట్టడంతో సంచలనం
- ఎమ్మెల్సీగా ఓడి గెలిచిన తీన్మార్ మల్లన్న
- కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయబట్టే గెలిచాడంటున్న ఆ పార్టీ నేతలు



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పెట్టిన బీసీ చిచ్చు బాగానే రగులుకుంటోంది. అధికారపార్టీలో ఉంటూనే తీన్మార్ కులగణన సర్వే రిపోర్టును బహిరంగంగా తగలబెట్టడంతో నిప్పు రాజుకుంది. ప్రభుత్వంపైఆరోపణలు చేస్తున్నాడు రేవంత్ రెడ్డిని మల్లన్న బాగా టార్గెట్ చేస్తుండటంతో ప్రభుత్వంతో పాటు పార్టీలో కూడా మంటలు రేగుతున్నాయి. కులగణన సర్వే రిపోర్టుపై ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ నేతలుచేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ ఎమ్మెల్సీమల్లన్న ఆరోపణలు మద్దతుగా నిలుస్తుండటంతో ఏమి చేయాలో? అర్థంకాక మంత్రులు తలలుపట్టుకుంటున్నారు. సర్వే రిపోర్టుపై స్వయంగా అధికారపార్టీ నేతే ఆరోపణలు చేస్తుండటంతో ప్రతిపక్షాల నేతల ఆరోపణలకు బలం చేకూరినట్లవుతోంది. దీంతో మల్లన్న మద్దతుదారులంతా ఒక్కసారిగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమిప్పుతున్నారు.

**మల్లన్న వ్యవహారం ఇపుడే కాదు కొంతకాలంగా పార్టీకి ఇబ్బంది**

మల్లన్న వ్యవహారం ఇపుడే కాదు కొంతకాలంగా పార్టీతో పాటు రేవంత్ కు ఇబ్బందిగా తయారైంది. ఎందుకంటే కాంగ్రెస్ టికెట్ మీద నల్లగొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా గెలిచిన తీన్మార్ కొంతకాలం తర్వాత పార్టీ, ప్రభుత్వానికి పంటికింద రాయిలాగ తయారయ్యాడు. ప్రభుత్వ విధానాలను బహిరంగంగానే తప్పుపడుతున్న విషయం అందరికీ తెలిసిందే. తీన్మార్ ఆరోపణలను ఆధారంగా చేసుకుని ప్రతిపక్షాల నేతలు కూడా ప్రభుత్వంపై రెచ్చిపోతున్నారు. ప్రతిపక్షాల నేతల ఆరోపణలకు మంత్రులు సమాధానాలు ఇస్తుంటే మళ్ళీ మల్లన్న పిక్చర్ కి వచ్చేసి మరిన్ని ఆరోపణలతో రెచ్చిపోతున్నాడు. దాంతో అటు ప్రతిపక్షాల నేతల ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టలేక ఇటు తీన్మార్ ను కంట్రోల్ చేయలేక మంత్రులు బాగా ఇబ్బందిపడుతున్నారు.

**తాజాగా కులగణన సర్వే రిపోర్టును తీన్మార్ తగలబెట్టడంతో సంచలనం**

తాజాగా కులగణన సర్వే రిపోర్టును తీన్మార్ తగలబెట్టడం పార్టీలో సంచలనంగా మారింది. దాంతో పార్టీ ఎంఎల్సీకి షోకాజ్ నోటీసు జారీచేసింది. అయితే ఆ నోటీసుకు తీన్మార్ సమాధానం

మిగతా 2వ పేజీలో...

## రేవంత్‌కు ఎమ్మెల్యేల భయం!

- సపరేట్ మీటింగ్స్ అందుకేనా?
- అసంతృప్తి ఎమ్మెల్యేలను బుజ్జగించేందుకా?
- ఇప్పటికే ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు
- ఎమ్మెల్యేల మెడపై వేలాడుతున్న అనర్హత కత్తి
- సుప్రీం తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ
- ప్రతిపక్షం వ్యూహంపైనా భయం
- రోజురోజుకూ పెరుగుతున్న ప్రజా వ్యతిరేకత
- ఎమ్మెల్యేలు చేజారతారేమోనన్న ఆందోళన
- ప్రతిపక్షం వ్యూహంపైనా లోలోన భయం
- వరుస రాజకీయ పరిణామాలతో గుబులుగుబులుగా సీఎం



**బ్యూరోచీఫ్, నీలగిరివార్త :**
ఏడాది తర్వాత పార్టీలో తనకు తిరుగులేదనుకుంటే యువ ఎమ్మెల్యే సైతం ధిక్కార స్వరం వినిపించే పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యేలు ఎగరేసిన తిరుగుబాటు జెండా సీఎం రేవంత్ రెడ్డిని ఇరకాటంలో పెట్టేసింది. ఎప్పుడు ఏమవుతుందనే టెన్షన్ ఆయన్ను పట్టుకుంది. ఒకపక్క సొంతపార్టీ ఎమ్మెల్యేల రహస్య భేటీ,మరోపక్క సుప్రీంకోర్టు లో ఫిరాయింపుఎమ్మెల్యేల విచారణ ఇంకోపక్కప్రజావ్యతిరేకత కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయని, పార్టీలో పరపతిని తగ్గిస్తున్నాయన్న ఆందోళన సీఎంలో నెలకొందన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే పార్టీ ఎమ్మెల్యేలతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అవుతున్నారని, వారిని బుజ్జగించి, మళ్లీ దారిలోకి తెచ్చుకుంటేనే తన ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా ఉండదన్న ఆలోచనల్లో సీఎం రేవంత్ ఉన్నట్టు తెలుస్తుంది. ఎమ్మెల్యేల రహస్యభేటీతో ఒక్కసారి గా షాక్ తిన్న సీఎం రేవంత్ రెడ్డి దిద్దు బాటు చర్యలకు దిగినట్టు రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది తన పదవికే ఎసరు తెచ్చేలా ఉన్న తాజా రాజకీయ పరిణామాలతో అలర్ట్ అయిన ఆయన సత్వరం ఎమ్మెల్యే లతో చర్చించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది అంతర్గతపోరును కట్టడిచేయకుంటే తనకు ఇబ్బందులుతప్పవన్న టెన్షన్ తో ఎమ్మెల్యేలతో ఎంసీహెచ్ఆర్డీలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారని సమాచారం. ముఖ్యంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్టుగా తెలుస్తుంది. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌లో ఎమ్మెల్యేలు సమావేశం అయినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టార్గెట్‌గా ఈ సమావేశం జరిగిందన్న చర్చ అప్పుడుజరిగింది. కొన్ని నియోజక వర్గాలకు మాత్రం ప్రభుత్వం నుంచి నిధులు అందుతున్నాయన్న అసంతృప్తితో ఎమ్మెల్యేలు రగిలిపోతున్నారని, మంత్రి పొంగులేటి వ్యవహార శైలి కూడా వారిలో అసంతృప్తికి కారణమన్న ప్రచారం నాడు జరిగింది. డైరెక్టుగా


మిగతా 2వ పేజీలో...

### ఎమ్మెల్యేలకు సీఎం స్ట్రాంగ్ వార్నింగ్!

- ఎవరైనా లైన్ క్రాస్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక
- ఎవరి చరిత్ర ఏంటో? అందరికీ తెలుసు రెచ్చిపోతున్న నేతలు
- అంతర్గత సమస్యలు ఉంటే పార్టీ ఇన్‌ఛార్జ్ దృష్టికి తేవాలి. సీఎం
- రెండు భారీ బహిరంగ సభల నిర్వహణ ఢిల్లీకి అందుకే వెళ్తున్నాం! మహేష్

2లో

### సీఎం రేవంత్‌పై తిరుగుబాటు బావుటా?



### తెలంగాణకు రూ.176.5 కోట్ల టిప్పు

- ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి పథకం ప్రోత్సాహం
- నిధుల విడుదలకు కేంద్రం ఆమోదం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి పథకం "కింద తెలంగాణకు రూ. 176.5 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద నిర్దేశించిన మైలురాయిని సాధించినందుకు రాష్ట్రాలు ప్రోత్సాహక మొత్తాన్ని పొందేందుకు అర్హులు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ రోడ్డు రవాణా శాఖ అదనపు ప్రోత్సాహక సహాయం అందించింది. తెలంగాణ ఈ పథకం ద్వారా మైల్ స్టోన్ 1లో రూ. 51.5 కోట్లు , మైల్ స్టోన్ 2లో రూ. 125 కోట్లకు అర్హత పొందింది. అంతే కాకుండా.. మోటార్ వెహికల్ ట్యాక్స్ కన్సెషన్ పథకం కింద తెలంగాణ రూ. 50 కోట్లు అర్హత

మిగతా 2వ పేజీలో...

## రూ.10 కోట్లకు ప్రజలకు బులియన్ వ్యాపారి టోకరా!

- ఐదు రోజుల క్రితమే పరారీ? గురువారం బయటపడ్డ బండారం?
- గోదావరిఖనిలో గగ్గోలు పెడుతున్న బాధితులు పరేషాన్!
- పరారీలో బులియన్ వ్యాపారి? దుకాణం అమ్మి ఉడాయించిన వైనం
- నమ్మకమే పెట్టుబడి.నమ్మకంగా నమ్మించి వ్యాపారాలు చేయడం!
- ఆ నమ్మకాన్నిఅడ్డంపెట్టి అప్పులు కోట్ల రూపాయలతో ఉడాయించడం



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రూ. 10కోట్లకుటోకరాపెట్టిబులియన్ వ్యాపారి పరారైన ఉదంతం పెద్దపల్లి జిల్లాలో సంచలనం రేపింది. ఏకంగా దుకాణాన్ని అమ్మి ఉడాయించిన వ్యాపారితీరుతో పారిశ్రామికప్రాంతం గోదావరిఖనిలోబాధితులు లబోదిబో అంటున్న నేపథ్యం. నమ్మకమే పెట్టుబడి. నమ్మకంగా వ్యాపారాలు చేయడం ఆ నమ్మకాన్ని అడ్డం పెట్టుకొని అప్పులు చేయడం. ఆ తర్వాత కోట్ల రూపాయలతో ఉడాయించడం ప్రస్తుత కాలంలో పరిపాటిగా మారిపోయింది. తాజాగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోగత 35ఏళ్లుగా బులియన్ మార్కెట్ ప్రముఖ బులియన్ వ్యాపారి 10కోట్ల రూపాయలతో పరారైన ఉదంతం తీవ్రస్థాయి చర్చకు దారితీసింది. 35 ఏళ్ల క్రితం మహారాష్ట్ర ప్రాంతం నుండి ఇక్కడికి బతుకుదెరువుకు వచ్చిన సదరు వ్యాపారి బులియన్ మార్కెట్ రంగంలో ప్రముఖంగా ఎదిగాడు. గోదావరిఖని పట్టణంలోని ప్రముఖ బులియన్ వ్యాపారి బంధువైన సదరు బంగారందుకాణంకొంతకాలం గా నష్టాలను చవిచూస్తూ అప్పులకు గురైనట్లు ప్రచారం జరుగుతుంది.

**ఐదు రోజుల క్రితమే పరారీ? గురువారం బయటపడ్డ బండారం?**

ఈ క్రమంలోనే సదరు వ్యాపారి తనకు సంబంధించిన దుకాణ సముదాయాలను అమ్మకానికి పెట్టినట్లుగా చెబుతున్నారు. ఐదు రోజుల క్రితమే పరారీ. సదరు బులియన్ వ్యాపారి ఐదు రోజుల క్రితమేపట్టణం విడిచివెళ్లిపోయాడన్న విషయం

మిగతా 2వ పేజీలో...

## కేటీఆర్ అకస్మాత్తుగా ఢిల్లీ ఎందుకు వెళ్లినట్టు?

- కేంద్ర మంత్రులను వరస కలయికలు ఎందుకు?
- సీఎల్పీ భేటీ తర్వాత సీఎం రేవంత్ రెడ్డికూడా ఢిల్లీ పయనం
- రాష్ట్రానికి చెందిన ఇద్దరు కీలక నేతలు ఢిల్లీ వెళ్లడం సంచలనం
- ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిని కలిసిన కేటీఆర్
- ప్రోటోకాల్ ప్రకారం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసే అవకాశం



**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త :**
హస్తిన ప్రోగ్రాం పెట్టుకున్న కేటీఆర్ కేంద్ర మంత్రులను వరుసగా కలుస్తున్నారు. ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి ని కేటీఆర్ కలిశారు. జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించి వినతిపత్రం అందించారు గతంలో ముఖ్యమంత్రి గా కేసీఆర్ ఉన్నప్పుడు పంపిన ప్రతిపాదనల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులను మరింతగా పొడిగించాలని కోరారు. సూర్యాపేట నుంచి సిరిసిల్ల వరకు జాతీయ రహదారి 368 - బీ నిర్మిస్తున్న నేపథ్యంలో దానిని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరి ని కేటీఆర్ కోరారు. ఈ రహదారి వెంట ఉన్న వేములవాడ, కొండగట్టు, ధర్మపురి ఆలయాలు మరింత అభివృద్ధి చెందితయని ఆయన పేర్కొన్నారు. మానేరు నదిపై రోడ్, బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ముఖ్యమంత్రిగా

మిగతా 2వ పేజీలో...

## కీలక నిర్ణయాలకు ఏపీ ఆమోదం

**అమరావతి, నీలగిరివార్త :**
ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆసక్తి కర నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఈఏపి ప్రాజెక్టులు మినహా ఏపి సీఆర్డీఏ చేపట్టే పనులకు టెండర్ల పరిమితి పెంపు కోసం నిభందనల సవరణ కోసం కేబినెట్ లో చర్చించారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఇకపై 34 శాతం రిజర్వేషన్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో బీసీలకు కీలక పదవులు దక్కే అవకాశం ఉంది. మొత్తం 21 అంశాలు ఏజెండాగా ఏపీ కేబినెట్ సమావేశం కొనసాగుతోంది. ఏపీ మంత్రివర్గ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీ ఎస్సి ఎస్టీ, మైనారిటీ లకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2019 లో చేసిన చట్టాన్ని వెనక్కు తీసుకుంటూ నిర్ణయం తీసుకున్నారు.



ఇదే సమయంలో ఆ చట్టంలో లోటుపాట్లు సవరించేలా కొత్తం చట్టం తెచ్చే ప్రతిపాదన పై కేబినెట్ లో చర్చించి ఆమోదం తెలిపారు. టిటిడిలో పోటు లో పని చేసే వర్కర్లను

మిగతా 2వ పేజీలో...

## 12 నుంచి మినీ మేడారం జాతర

- 4 రోజులపాటు జాతర సంబురాలు
- పటిష్ట ఏర్పాటు చేసిన అధికారులు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది. బుధవారం మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగె పండుగను నిర్వహిస్తుంటారు. ఈ నెల 12న జాతర ప్రారంభం కానుండటంతో పూజారులు బుధవారం గుడి మెలిగె పండుగకు శ్రీకారం చుట్టారు. బుధవారం మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్ధబోయిన వంశస్థులు, కన్నెపల్లలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగె పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడించారు. ఇప్పటి నుంచి మినీ జాతర ముగిసే వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మిగతా 2వ పేజీలో...



శుక్రవారం
07- 02- 2025



## మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని కోరిన నార్సింగి పోలీసులు

**డ్రగ్ వినియోగం కూపీలాగే ప్రయత్నాలు**

**హైదరాబాద్ - నీలగిరివార్త:** మస్తాన్ సాయి కేసులో పోలీసులు దర్యాప్తులో వేగం పెంచారు. దీనిలో భాగంగా మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని నార్సింగ్ పోలీసులు కోరారు. ఇందులో లోతైన దర్యాప్తు చేయాలని భావిస్తున్న పోలీసులు.. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో వందలాది వీడియోస్‌ను గుర్తించిన పోలీసులు.. మొబైల్‌ను సీజ్ చేశారు. మస్తాన్ సాయి స్నేహితుడు కాజాను అరెస్ట్ చేసి 41 నోటీసులు జారీ చేశారు. డ్రగ్స్ టెస్ట్‌లోనూ మస్తాన్ సాయికి పాజిటివ్ రిపోర్ట్ వచ్చింది. మస్తాన్ సాయి మొబైల్‌లో వేలాదిమంది అమ్మాయిల కాంటాక్ట్ లిస్ట్ ఉన్నట్లు తెలుస్తోంది. డ్రగ్స్ ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారని ఆరా పోలీసులు ఆరా తీయనున్నారు. నగ్న వీడియోలు, డ్రగ్స్ వ్యవహారంపై నార్సింగి పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా.. మస్తాన్ సాయి కొంతమంది యువతులను ట్రాప్ చేసి నగ్న వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ పాల్పడ్డాడని అభియోగాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు పోలీసులు. మరోవైపు మస్తాన్ సాయి డ్రగ్స్ వ్యవహారం కూడా బయటపడింది. వీకెండ్స్‌లో తన ప్లాట్‌లో డ్రగ్స్ పార్టీలు చేసేవాడని.. దీనికి సంబంధించిన వీడియోలను కూడా పోలీసులు సేకరించారు. డ్రగ్స్, నగ్న వీడియోలకు సంబంధించి పూర్తి స్థాయిలో నార్సింగ్ పోలీసులు విచారణ జరిపే అవకాశం ఉంది. లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు.. మస్తాన్ సాయిని అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు కూడా తరలించారు. అయితే జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించే క్రమంలో మస్తాన్ సాయికి కాజా అనే యువకుడికి డ్రగ్ టెస్ట్ చేయడంతో ఇద్దరికీ పాజిటివ్ వచ్చింది. ఈ క్రమంలో డ్రగ్ కోణాలపై కూడా పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని పోలీసులు భావిస్తున్నారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్, మొబైల్‌ను సీజ్ చేసిన పోలీసులు... వాటిని ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. వచ్చే వారంలో ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు వచ్చే అవకాశం ఉంది. ఈ రిపోర్టుపై, వారంతరాల్లో డ్రగ్స్ పార్టీలపై మస్తాన్‌ను కస్టడీలోకి తీసుకుని విచారణ జరిపే అవకాశం ఉంది. నార్సింగ్ పోలీసులు వారం రోజుల పాటు కస్టడీకి కోరినప్పటికీ కోర్టు ఎన్నిరోజుల పాటు కస్టడీకి అనుమతిస్తుంది అనేది మరికాసేపట్లో తెలియనుంది.

## టెట్ పరీక్షల్లో 83,711 మంది అభ్యర్థులు అర్హత

**హైదరాబాద్- నీలగిరివార్త:**
రాష్ట్రంలో జనవరి 2 నుంచి జనవరి 20 వరకు 20 సెషన్స్‌లో టెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. పరీక్షలకు 2,05,278 మంది హాజరయ్యారు. వీరిలో రెండు పేపర్లు కలిపి 83,711 (40.78 %) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఇందులో పేపర్-1లో 69,476 మంది అభ్యర్థులకుగాను 41,327 (59.48 %) మంది క్వాలిఫై అయ్యారు. ఇక పేపర్-2లో మ్యాథ్స్ అండ్ సైన్స్‌లో 69,390 మంది పరీక్షకు హాజరుకాగా.. 23,755 (34.24 %) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. సోషల్ స్టడీస్ పేపర్‌లో 66,412 మందికిగాను.. 18,629 (28.205 %) మంది అర్హత సాధించారు. మొత్తానికి పేపర్-1, పేపర్-2 రెండూ కలిపి 2,05,278 మంది పరీక్షలకు హాజరుకాగా.. 83,711 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణలో టెట్ పరీక్షలకు సంబంధించిన ఫలితాలతోపాటు ఫైనల్ ఆన్సర్ కీని విద్యాశాఖ విడుదల చేసింది. పేపర్లు, సబ్జెక్టులవారీగా అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్సర్ కీని అందుబాటులో ఉంచింది. ఆన్సర్ కీతోపాటు అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లు అందుబాటులో ఉన్నాయి. టెట్ పరీక్షలకు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ కీని పాఠశాల విద్యాశాఖ జనవరి 24న విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి జనవరి 25 నుంచి 27న సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించింది. టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించారు. ఒక్కో పేపర్‌లో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్-1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు- 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు - 60 మార్కులు కేటాయించారు. పరీక్షల్లో అర్హత మార్కులను ఓసీలకు 90గా, బీసీలకు 75గా, ఎస్సీ-ఎస్టీ-దివ్యాంగులకు 60గా నిర్ణయించారు. తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్, పీజీ ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశాలకు సంబంధించిన పరీక్ష తేదీలు ఖరారయ్యాయి. త్వరలోనే దరఖాస్తు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ ఫీజు ఇతర వివరాలతో కూడిన వివరణాత్మక నోటిఫికేషన్లను సంబంధిత సెట్ కన్వీనర్లు ప్రకటించనున్నారు. టీజీ ఎప్‌సెట్-2025 ఫిబ్రవరి 20న, పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల కానుంది.

## కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలి

**విలేకరుల సమావేశంలో మాజీ సీఎం వైఎస్ జగన్**

**అమరావతి- నీలగిరివార్త:**



కష్టాలు అందరికీ వస్తాయి, కానీ కష్టాలు తట్టుకుంటేనే ఇంకా రెట్టింపు మంచి రోజులు వస్తాయని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. వైసీపీ రాజ్యసభ సభ్యులు పార్టీని వీడటం సహా.. పార్టీ నేతలు, కార్యకర్తలపై నమోదవుతున్న కేసులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తమ పార్టీ నేతలపై చంద్రబాబు సర్కార్ తప్పుడు కేసులు పెడుతోందని ఆరోపించారు. అంతేకాదు.. లిక్కర్ విషయంలో మిథున్ రెడ్డి పేరును తీసుకురావడంపైనా ఆయన తీవ్రంగా స్పందించారు. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. మిథున్ రెడ్డి తండ్రి ఏ శాఖ మంత్రి.. ఆయనకు మద్యానికి సంబంధం ఏంటి? అని ప్రశ్నించారు. ఎవరో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం ద్వారా వైసీపీని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని జగన్ ఆరోపించారు. 'ఎవరైనా డబ్బులు ఎందుకు ఇస్తారు.. మద్యం రేట్లు మేము పెంచామా.. మద్యం బేసిక్ రేట్లు పెంచి.. సరఫరా తగ్గించినందుకు నాకు లంచాలు ఇస్తారా.. రేట్లు పెంచి సరఫరా పెంచిన చంద్రబాబుకు మామూళ్లు ఇస్తారా.. నాలాగా ఎందుకు చంద్రబాబు బటన్ నొక్కలేకపోతున్నారు.. నాకు డబ్బుపై వ్యామోహం లేదు.. అందుకే డీబీటీలో రెండున్నర లక్షల కోట్లు ఇచ్చాం.' అని వైఎస్ జగన్ తాను చేసిన పనులను చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో వైసీపీని వీడుతున్న రాజ్యసభ సభ్యుల అంశాన్ని జగన్ ప్రస్తావించారు. ముఖ్యంగా.. విజయసాయి రెడ్డి అంశాన్ని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలకు సీఎం స్ట్రాంగ్ వార్నింగ్!

- ఎవరైనా లైన్ క్రాస్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక
- ఎవరి చరిత్ర ఏంటో? అందరికీ తెలుసు రెచ్చిపోతున్న నేతలు
- అంతర్గత సమస్యలు ఉంటే పార్టీ ఇన్‌ఛార్జ్ దృష్టికి తేవాలి. సీఎం
- రెండు భారీ బహిరంగ సభల నిర్వహణ ఢిల్లీకి అందుకే వెళ్తున్నాం! మహేష్

**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త :**
ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎవరైనా లైన్ క్రాస్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈరోజు జరిగిన సీఎల్పీసమావేశం లో సీఎం రేవంత్ రెడ్డి.లైన్ దాటుతున్ననేతల.వ్యవహారంపై ఘాటుగా స్పందించారు. ఎవరైనా పార్టీలో ఉండాలంటే లిమిట్‌లో ఉండాలని, లైన్‌లో ఉండి నడుచుకోవాలని చెప్పారు. కాదుకూడదు లిమిట్ క్రాస్ చేస్తాం.. లైన్ దాటుతాం అంటే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగానే పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఎమ్మెల్యేలకు పలు సూచనలు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక గ్రామాలను ఏకగ్రీవం చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపైనే ఉంటుందని చెప్పారు. అయితే ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇవ్వడం ప్రస్తుతం సంచలనంగా మారింది. కొందరిని ఉద్దేశించే రేవంత్ ఈ వార్నింగ్ ఇవ్వడం జరిగిందని తెలుస్తోంది. కొన్ని రోజులుగా తీన్మార్ మల్లన్న, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేస్తున్న పనులను చూసే సీఎం రేవంత్. ఈరోజు వార్నింగ్ ఇవ్వడం జరిగిందని సమాచారం.

**ఎవరి చరిత్ర ఏంటో?అందరికీ తెలుసు**

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పార్టీ నేతలతో తన నివాసంలో డిన్నర్ మీటింగ్ నిర్వహించారు. ఆ సమావేశంలో పలు అంశాలపై



చర్చించుకున్నారాని, పార్టీ మారాలన్న అంశం కూడా చర్చకు వచ్చినట్లు ప్రచారం జరిగింది. కాగా దానిపై స్పందించిన అనిరుధ్ రెడ్డి. భేటీ జరిగిన మాట వాస్తవమేనని స్పష్టం చేశారు. ఒకే పార్టీ నేతలం కలిసి భోజనం చేయడం తప్పా? అని పార్టీని ప్రశ్నించారు. పార్టీ నేతలం కలిసి భోజనం చేశామని, ప్రచారం జరుగుతున్నట్లు చర్చలు ఏం జరగలేదని అన్నారు. ఎమ్మెల్యేలు భేటీ అయిన విషయం వాస్తవమే. మేము రహస్యంగా సమావేశం కాలేదు. అధిష్టానానికి చెప్పాల్సింది చాలానే ఉంది. నా క్యారెక్టర్‌ను తప్పుగా చూపిస్తే ఊరుకునేదే లేదు. ఎవరి చరిత్ర ఏంటో అందరికీ తెలిసిందే. అన్ని ఆధారాలతో పెద్దలతో మాట్లాడతా అని అనిరుధ్ వ్యాఖ్యానించారు.

అంతర్గత సమస్యలు ఉంటే పార్టీ ఇన్‌ఛార్జ్ దృష్టికి తేవాలి. సీఎం సీఎల్పీ మీటింగ్‌లో అనిరుధ్ రెడ్డి నివాసంలో జరిగిన డిన్నర్ మీటింగ్ ప్రస్తావన వచ్చింది. దీంతో తాము డిన్నర్ కోసమేకలిశామని,ఎలాంటి ఎటువంటి రహ్యాభేటీ కాదని సదరు ఎమ్మెల్యేలు విరవణ ఇచ్చారు. దీంతో అంతర్గత సమస్యలు ఉంటే పార్టీ ఇన్‌ఛార్జ్, ఇన్‌ఛార్జ్ మంత్రి, సీఎం దృష్టికి తీసుకురావాలని సీఎం రేవంత్ సూచించారు.అలా కాకుండా సొంత నిర్ణయాలుతీసుకుంటామంటే కుదరదని, ఎవరైనా పార్టీ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాల్సిందేనని, ఎవరికీ దీని నుంచి మినహాయింపు లేదని సీఎం సీరియస్ అయ్యారు.

**రెండు భారీ బహిరంగ సభల నిర్వహణ ఢిల్లీకి అందుకే వెళ్తున్నాం! మహేష్**

ఐదు గంటల పాటు జరిగిన సీఎల్పీ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. కులగణనపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని తెలిపారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం.రాష్ట్రఆదాయం,అప్పులు వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం.వాటికి అధిష్ఠానం నేతలను ఆహ్వానించడానికే ఢిల్లీకి వెళ్తున్నాం. ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవడం తప్పు కాదు అని అన్నారు.

## సీఎం రేవంత్‌పై తిరుగుబాటు బావుటా?

- బెంగుళూరుకు రహస్యంగా మంత్రులు ఎమ్మెల్యేలు?
- బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేను తీసుకొస్తే సహకరించడం లేదు
- రేవంత్ కి వ్యతిరేకంగా మంత్రి జూపల్లి ఖర్గేను కలిసి ఫిర్యాదు

**బ్యూరోఛీఫ్ నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్రంలో మరో బిగ్ బ్లాస్టింగ్ న్యూస్ తెరపైకి వచ్చింది. తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు ఇంకా చల్లారలేదని వార్తలు వస్తున్నాయి. ఇక తాజాగా తెలంగాణరాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు బెంగళూరు వరకు చేరుకున్నట్లు సమాచారం అందుతోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా బెంగుళూరులో ఖర్గేను కలిశారటమంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. ఇప్పుడు ఈ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగురవేసేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు స్కెచ్ వేసినట్లు వార్తలు వస్తున్నాయి. తనకు ప్రాధాన్యం లభించడం లేదని, బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేను తీసుకొస్తే కనీసం సహకరించడం లేదని సన్నిహితుల వద్ద చాలా బాధపడ్డారట మంత్రి జూపల్లి కృష్ణారావు. ఇక ఇవాళ రేవంత్ రెడ్డి, దీపాదాస్ మున్షి మీటింగ్ ఉండగా నిన్న రాత్రే బెంగుళూరులో కృష్ణ,తుంగభద్రకు నీటి విడుదల విషయమై వెళ్లి ఖర్గేను కలిసి గోడు వెళ్లబోసుకున్నారట మంత్రి జూపల్లి కృష్ణారావు. గద్వాల నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి తనకి కాకుండా సరితా తిరుపతయ్యకు ప్రాధాన్యం ఇస్తున్నారని మల్లిఖార్జున ఖర్గేకు ఫిర్యాదుచేశారట మంత్రి జూపల్లి కృష్ణారావుఉప ఎన్నికలు



వస్తే తన పరిస్థితి ఏమిటని? అయోమయంలో ఉన్న బండ్ల కృష్ణమోహన్ రెడ్డికు భరోసాకల్పించేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు. బెంగళూరు తీసుకువెళ్లారని వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి ప్రాధాన్యత ఇవ్వాలని సరితను పక్కన బెట్టాలని కోరారట మంత్రి జూపల్లి కృష్ణారావు. ఐతే దీనిపై మల్లిఖర్జున ఖర్గే కూడా చాలా సానుకూలంగా స్పందించారని వార్తలు వస్తున్నాయి.ఈ తరుణంలోనే ఇవాళ ఢిల్లీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెళ్లనున్నాడు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి విషయంపై రేవంత్ ను అడుగనున్నారట కాంగ్రెస్ పెద్దలు.

## తెలంగాణకు రూ.176.5 కోట్ల టిప్పు

మొదటిపేజీ తరువాయి..

సాధించింది. మైల్ స్టోన్ -2 కింద రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలు పైబడిన రవాణా వాహనాలను తొలగించేందుకు స్క్రాపింగ్ ప్రణాళికను పంపించింది. ఈ స్క్రాపింగ్ పథకంతో మరో రూ.75 కోట్లు అర్హత సాధించింది. రాష్ట్రంలోని మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రాధాన్యతగా తీసుకుని పని చేయడం ద్వారా తెలంగాణ రూ.31.5 కోట్లు అర్హత పొందింది. ప్రాధాన్యత లేని జిల్లాలకు రూ.20 కోట్లు పొందేందుకు అర్హత పొందింది. ఈ మైలురాయి కింద మొత్తం అర్హత కలిగిన ప్రోత్సాహకం రూ.51.5 కోట్లు. ఈ ఆర్థిక సాయం రాష్ట్రంలో రవాణా రంగం అభివృద్ధికి ఉపయోగపడనుంది. ఇంతలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి అనుసంధానించే లింక్ రోడ్డు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానితో అనుసంధానించే రోడ్లు, ప్రస్తుత రహదారి మౌలిక సదుపాయాల అప్ గ్రేడ్ అనే మూడు విభాగాలుగా వర్గీకరించబడిన పనులను చేపట్టడంలో నియమాలను పాటించాలని మంత్రి అధికారులను కోరారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేయడానికి కన్సల్టెంట్లను గుర్తించాలని ఆదేశించారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద చేపట్టిన రోడ్ల పురోగతిని సమీక్షించడానికి సీనియర్ ఆర్ అండ్ బీ అధికారులతో సమావేశమైన మంత్రి.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## కాంగ్రెస్‌లో తీన్మార్ బీసీ చిచ్చు

మొదటిపేజీ తరువాయి..

ఇస్తారని ఎవరూ అనుకోవటంలేదు. తీన్మార్ వైఖరి చూస్తుంటే ఎక్కువరోజులు కాంగ్రెస్ లో కంటిన్యూ అవుతారా? అన్న అనుమానాలు పెరిగిపోతున్న నేపథ్యం.మల్లన్నపై ఫైర్ అయిన మంత్రి సీతక్క మాట్లాడుతూ అసలు మల్లన్న ఏ పార్టీనో ముందు తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీలో ఉండదలచుకుంటే మల్లన్న కాంగ్రెస్ పార్టీ లైనులోనే రాజకీయాలు చేయాలని కూడా సూచించారు. తాను నిర్వహించిన సమావేశాలకు పిలిచినా తీన్మార్ హాజరుకాలేదన్నారు. పార్టీలో ఉండి పార్టీ, ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేట్లుగా మాట్లాడటం తీన్మార్ కు మంచిదికాదని హితవు కూడా పలికారు. ఇదే విధంగా మరో మంత్రి పొన్నంప్రభాకర్ కూడా స్పందించారు. కులగణన సర్వే రిపోర్టును తీన్మార్ తప్పుపట్టడం మంచిదికాదన్నారు. బీసీలకు న్యాయంచేయటానికి తీన్మార్ దగ్గర ఏదైనా ప్లాన్ ఉంటే వచ్చిమాట్లాడాలేకాని ఇలా బహిరంగంగా నిరసనలు తెలపటం తప్పన్నారు.ఈరోజు జరిగిన సీఎల్పీ సమావేశానికి కూడా తీన్మార్ మల్లన్న హాజరుకాలేదు. దాంతో పార్టీకి తీన్మార్ కు మధ్య గ్యాప్ బాగా పెరిగిపోతోంది. పార్టీతో పాటు బయట జరుగుతున్న పరిణామాలను గమనిస్తుంటే తీన్మార్ ఎక్కువరోజులు కాంగ్రెస్ లో కంటిన్యు అయ్యే విషయంలో అనుమానాలు పెరిగిపోతున్నాయి.

**ఎమ్మెల్సీగా ఓడి గెలిచిన తీన్మార్ మల్లన్న**

తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ గా పోటీచేసిన మొదటిసారి ఓడిపోయి రెండోసారి పోటీచేసి గెలిచాడు. 2021లో నల్గొండ-ఖమ్మం-వరంగల్ జిల్లాలగ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలో తీన్మార్ ఇండిపెండెంటుగా పోటీచేశారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన పల్లా రాజేశ్వరరెడ్డి కి 1,11,090 ఓట్లు రాగా, తీన్మార్ కు 83,520 ఓట్లొచ్చాయి. ఓడిపోయిన తర్వాత తీన్మార్ కాంగ్రెస్ లో చేరాడు 2023 ఎన్నికల్లో పల్లా ఎంఎల్ఏ గా గెలిచిన తర్వాత పదవికి రాజీనామా చేశారు. దాంతో గ్రాడ్యుయేట్ నియోజకవర్గం ఎంఎల్సీకి ఉపఎన్నిక అనివార్యమైంది. 2024లో జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన తీన్మార్ గెలిచాడు. ఎమ్మెల్సీగా గెలిచిన కొద్దిరోజులు బాగానే ఉన్న తీన్మార్ తర్వాత ఏమైందో తెలీదుకాని రేవంత్ ను టార్గెట్ చేయటం మొదలుపెట్టాడు. అప్పటినుండి మల్లన్న ప్రభుత్వానికే కాదు పార్టీకి కూడా ఎమ్మెల్సీ దూరమైపోతున్నాడు. కులగణన సర్వే రిపోర్టును తగలబెట్టడంతో చివరకు తీన్మార్ కు పార్టీ షోకాజ్ నోటీసు జారీచేసింది.

**కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయబట్టే గెలిచాడంటున్న ఆ పార్టీ నేతలు**

కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేశాడు కాబట్టే ఎమ్మెల్సీ గా గెలిచిన విషయాన్ని తీన్మార్ మర్చిపోయాడు. అంతకుముందే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఊపుమీదున్న ఎంఎల్ఏలు, మంత్రులు, సీనియర్ నేతలంతా కష్టపడి తీన్మార్ ను గెలిపించారు. అయితే తన గెలుపు తన గొప్పదనంగా తీన్మార్ భావిస్తున్నట్లున్నాడు. అందుకనే ప్రభుత్వాన్ని నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు. ఇదే విషయాన్ని మంత్రి సీతక్క గుర్తుచేశారు. తామంతా ఎన్నికల్లో కష్టపడి పనిచేయబట్టే తీన్మార్ గెలిచిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని చెప్పారు.అయితే తీన్మార్ భావన ఎలాగుందంటే తాను అభ్యర్థిగా పోటీచేయబట్టే కాంగ్రెస్ గెలిచిందన్నట్లుగా ఉంది. తొందరలోనే తీన్మార్ విషయం ఏదో ఒకటి తేలిపోతుందనే అనుకుంటున్నారు. మరి చివరకు ఏమి జరుగుతుందో ఎదురు చూడాల్సిఉంది.

## రూ.10 కోట్లకు ప్రజలకు బులియన్ వ్యాపారి టోకరా!

మొదటిపేజీ తరువాయి..

గురువారం బయటకు పొక్కింది. దీంతో ఒక్కొక్కరుగా సదరు బులియన్ వ్యాపారికి అప్పులిచ్చిన బాధితులు, పెళ్లిళ్లు ఇతరత్రా కార్యక్రమాలకు నగలు చేసేందుకు డబ్బులు ఇచ్చిన బాధితులకు తెలియడంతో అంతా కూడా గోదావరిఖని పట్టణం లక్ష్మీ నగర్ లోని బులియన్ మార్కెట్లోకి చేరుకోవడంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. మేమంటే.. మేము.. అప్పులు ఇచ్చామంటూ సుమారు ఒక 100 మంది వరకు బాధితులు సదరు బులియన్ వ్యాపారికి సంబంధించిన దుకాణం వద్దకు చేరుకోగానే హడావుడి మొదలైంది.అప్పటికే సదరు బులియన్ వ్యాపారి ఆ దుకాణాన్ని అమ్మేశాడని తెలియడంతో బాధితులు షాక్‌కు గురై ఆందోళనకు దిగారు. మోసపోయామని తెలిసి బాధితులంతా గగ్గోలు పెడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గోదావరిఖని పట్టణ పోలీసులు దుకాణం వద్దకు చెరుకుని వివరాలను ఆరా తీశారు. మా ఇంట్లో పెళ్లిలకు సంబంధించి నగలు చేయమని లక్షలాది రూపాయలు ఇచ్చామని కొందరు బాధితులు అక్కడే రోదించడం కనిపించింది. రూ. 10 కోట్లతో ఉడాయించిన బిలియన్ వ్యాపారి ఉదంతం ఖనితోపాటు జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది.

## కేటీఆర్ ఢిల్లీ ఎందుకు వెళ్లినట్టు?

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ ఉన్న కాలంలోనే ఈ ప్రతిపాదనలు పంపించామని వాటిని పరిశీలించాలని కోరారు. కేటీఆర్ వెంట సబితా ఇంద్రారెడ్డి, పార్లమెంటు మాజీ సభ్యుడు వినోద్ కుమార్, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర ఉన్నారు.
ఇటీవల కాలంలో కేటీఆర్ పై రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెట్టింది. ఫార్ములా ఇ కేసులో అవకతవకలు జరిగాయని ఏసీబీ అధికారులు కేటీఆర్ ను విచారణకు పిలిపించారు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా కేటీఆర్ ను విచారించారు. ఈ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. ఆ తర్వాత విలేకరుల సమావేశంలో ధాటిగా మాట్లాడారు. తానే దర్యాప్తు సంస్థల అధికారులను తిరిగి ప్రశ్నించానని కేటీఆర్ చెప్పుకున్నారు. అయితే కేంద్ర మంత్రుల ప్రాపకం వల్లే కేటీఆర్ తన మీద కేసులు రాకుండా చూసుకున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించడం మొదలుపెట్టారు. ఇప్పుడు కూడా కేటీఆర్ హఠాత్తుగా ఢిల్లీ వెళ్లారు. ఇటీవల బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు బడ్జెట్ కు కేంద్రం ప్రపోజల్స్ తీసుకున్నప్పుడు కేటీఆర్ ఢిల్లీ వెళ్లలేదు. తెలంగాణకు వరాలు ప్రకటించాలని కోరలేదు. భారత రాష్ట్ర సమితి తరపున ఎటువంటి వినతి పత్రాలు కేంద్రానికి అందించలేదు. కానీ ఇప్పుడు కేటీఆర్ హఠాత్తుగా ఢిల్లీ వెళ్లడం అనేక సంచలనాలకు కారణమవుతోంది. మరోవైపు సీఎల్పీ భేటీ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికూడా ఢిల్లీ వెళ్లనున్నారు కులగణన నివేదికను రాహుల్ గాంధీకి అందించనున్నారు. ఆ తర్వాత వివిధ విషయాలపై కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడనున్నారు. అయితే ఉందని తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కీలక నాయకులు ఢిల్లీ వెళ్లడం సంచలనంగా మారింది. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి వచ్చిన తర్వాత ఫార్ములా ఈ కేసులో చలనం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసులో తదుపరి అడుగులను బలంగా వేస్తుందని తెలుస్తోంది. అందువల్లే కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని కేంద్ర మంత్రుల్ని కలిశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు.

## కీలక నిర్ణయాలకు ఏపీ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

సూపర్ వైజర్ లుగా అప్గ్రేడ్ చేస్తూ కేబినెట్ లో చర్చించారు. వీరిని సీనియ ర్ అసిస్టెంట్ కేడర్ కు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. స్టాంపు లు రిజిస్ట్రేషన్ల శాఖ లో డాక్యుమెంట్ ల రిజిస్ట్రేషన్ కు డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశ పెట్టే ప్రతిపాదన పై కేబినెట్ చర్చించింది. తిరుపతి జిల్లా లోని చెన్నై - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భూములు కోల్పోయిన వారికి పరిహారంగా ఎకరానికి 8 లక్షల చొప్పున ఇచ్చేందుకు కేబినెట్ లో ప్రతిపాదించారు. భారత్ లో తయారైన విదేశీ మద్యం , బీర్, ఎఫ్ ఎల్ స్పిరిట్ ల పై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ సవరణ కు కేబినెట్ లో ఆమోదం తెలిపినట్లు సమాచారం. విశాఖ గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి గజాల వరకు అభ్యంతరం లేని భూముల నిర్మాణానికి క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. గాజువాకను ప్రత్యేకంగా తీసుకుని ఈ ప్రాంతంలో వెయ్యి గజాల వరకు కూడా సవరణ చేయలని నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా చర్చగా ఉన్న పట్టాదారు పుస్తకం విషయంలో కూడా చట్టసవరణకు వచ్చిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఏపీ నాలెడ్జ్ సొసైటీ, కెపాసిటీ బిల్డింగ్ 2025కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎమ్ఎస్ఏఈ పాలసీని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించి వారికి మరిన్ని ప్రోత్సహకాలు అందించే విధంగా కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకు న్నారు. పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించడంతో పాటు.. రాష్ట్రంలోని మహిళా పారిశ్రామికవేత్త లను ప్రోత్సహించాలని నిర్ణయించారు. మరోవైపు పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించే అంశం పైన కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. సంక్షేమ పథకాల అమలు.. ఎమ్మెల్సీ ఎన్నికల తో పాటుగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ పైన మంత్రివర్గంలో చర్చించినట్లు తెలుస్తోంది.

## రేవంత్‌కు ఎమ్మెల్యేల భయం!

మొదటిపేజీ తరువాయి..

పార్టీ హైకమాండ్ తో మాట్లాడతానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పడం సంచలనంగా మారింది. తాజా భేటీలో గ్రూపుల వారీగా ఎమ్మెల్యేలతో చర్చించి, వారి నుంచి సమాచారం సేకరించి, వారికి భరోసా కల్పించాలనుకుంటున్నట్టు తెలుస్తుంది. ఇప్పుడు వారితో చర్చించకపోతే పార్టీలోని వర్గపోరు మరింత ముదిరే అవకాశముందన్న ఆందోళనలో రేవంత్ ఉన్నారన్న ప్రచారం జరుగోతంది. ఇప్పటికే ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తికి తోడు ఎమ్మెల్యేలలో వ్యతిరేకత నెలకొంటే మొదటికే మోసం వస్తుందన్న టెన్షన్‌లో రేవంత్ ఉన్నారని సమాచారం. అసంతృప్తితో ఉన్న ఎమ్మెల్యేలు చేజారకుండా ఈ సమావేశం నిర్వహిస్తున్నారని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక, సుప్రీం కోర్టులో ఈ నెల 10న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల పిటిషన్‌పై విచారణ జరగనుంది. అక్కడ వచ్చే తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వ్యతిరేకంగా తీర్పు వస్తే రేవంత్ సర్కార్ ఇబ్బందులు తప్పవు. ఆ 10 స్థానాల్లో మళ్లీ సభ్యులను గెలిపించుకోవడం కత్తిమీద సాములాంటిదే. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలుకాక జనాగ్రహం పెల్లుబుకుతున్న నేపథ్యంలో ఉపఎన్నికలకు వెళ్లడం అంత ఈజీ కాదన్న ఆందోళన సీఎం రేవంత్‌లో నెలకొందన్నది రాజకీయవర్గాల్లో జరుగుతున్న చర్చ. ఈ టెన్షన్ ఇలా ఉంటే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్‌ను మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆయన జనంలోకి వస్తే.. ప్రభుత్వంపై తీవ్ర ప్రభావం పడుతుందని, జనంలో వ్యతిరేకత పెరిగే ఛాన్సులు ఉన్నాయన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే పార్టీ ఎమ్మెల్యేలను బుజ్జగించే ప్లాన్ వేసినట్టుగా తెలుస్తుంది. పార్టీని సంస్థాగతంగా పటిష్టంచేసుకుందామనే సెంటిమెంట్ ను రంగరించి, వారిలో ఆ భావన కల్పించి పార్టీపై తన పట్టు కోల్పోకుండా సీఎం రేవంత్ రెడ్డి జాగ్రత్తపడుతున్నారన్న చర్చ జరుగుతుంది.

## 12 నుంచి మినీ మేడారం జాతర

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించనున్నారు. పూజలతో పాటు రాత్రివేళ్లల్లో డోలీలతో కొలుపును నిర్వహిస్తారు. అదే విధంగా కొండాయిలో గోవిందరాజులు, నాగులమ్మ జాతరను పురస్కరించుకుని మండమెలిగె పండుగను నిర్వహించారు. అలాగే పూనుగొండ్లలోని పగిడిద్దరాజు ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారంలోని మినీ మేడారం జాతరకు రూ.32 కోట్లతో ఏర్పాట్లు చేస్తోంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరకు దాదాపు 20 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులను కూడా మోహరించనున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం 7-2-2025




# ఏడుపాయల దేవాలయం మహా శివరాత్రి సందర్భంగా పార్కింగ్ స్థలాన్ని పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 06:
మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండలంలో ఏడుపాయల దేవాలయం పార్కింగ్ నియంత్రణ పై శాశ్వత పరిష్కారానికి పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏడుపాయల దేవాలయం పార్కింగ్ నియంత్రణకు శాశ్వత పరిష్కారం,మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జాతర నిర్వహణకు శాఖల వారీగా కార్యచరణపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి దేవాలయం ప్రతి ఆదివారం రోజు భక్తులు తండోపతండాలుగా అమ్మవారి దర్శనానికి విచ్చేస్తారని పార్కింగ్ నియంత్రణ చాలా కష్టతరమై తున్న తరుణంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారు లతో సమావేశం నిర్వహించి శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. అనంతరం రానున్న మహాశివ రాత్రి సందర్భంగా ఏడుపా యల జాతర నిర్వహణ ఏర్పాట్లపై శాఖల వారీగా నిర్వహించే కార్యక్రమాలపై సమగ్ర కార్యచరణ తయారు చేసి సోమ వారంలోగా సమర్పిస్తే అటువంటి నివేదికలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మంచు నగేష్,డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండలం పశు వైద్యశాలను ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 06:
మెదక్ జిల్లా కొల్చారం మండలం పశు వైద్యశాలను గురువారం ఆకస్మికంగా వెళ్లి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్యశాలలో సిబ్బంది హాజరు పట్టిక పశువుల వ్యాధి నిరోధక టీకాలు,మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు.అలాగే ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా పశువులకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందించి వ్యాధుల బారి నుండి రక్షించాలని అన్నారు.అధికారులు సిబ్బంది సమయపాలన పాటించి విధులకు హాజరు కావాలని సూచించారు.ఈకార్యక్రమంలో సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ సామాగ్రితో ప్రజలకు ఇబ్బందులు కల్గించొద్దు: జిల్లా కలెక్టర్



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి- 06
భవన నిర్మాణ సామాగ్రిని రహదారులపై ఉంచి, ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. వైరా రోడ్ లో భవన నిర్మాణాలు జరిగే చోట, రోడ్లపై ఇసుక తదితర నిర్మాణ వస్తువులు వేయడాన్ని గమనించిన కలెక్టర్ స్పందించి హెచ్చరిక చేశారు. భవన నిర్మాణ వస్తువులు, భవన వ్యర్థాలు రోడ్లపై వేయడంతో ప్రజలకు అసౌకర్యంతో పాటు, ప్రమాదాలకు ఆస్కారం ఉందని కలెక్టర్ అన్నారు. వీటిపై మునిసిపల్ అధికారులు జరిమానా విధించడంతో పాటు, చట్టరిత్యా చర్యలు చేపడతారని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దోమకొండ మండలంలో కాళీగా ఉన్న ఎస్సై పోస్టును నియమించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని నెలరోజుల నుండి దోమకొండకు ఎస్సై లేకపోవడం. దోమకొండ ఎస్సైగా పనిచేసిన అంజనేయులు బదిలీపై భిక్కనూర్ వెళ్లడం జరిగింది కానీ నెలరోజులు గడుస్తున్న కానీ దోమకొండకు మరో ఎస్సై లేకపోవడం ప్రజల్లో ఆందోళన చెందుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేద్దామని వెళితే దోమకొండ ఎస్సై గా ఎవరిని ఇంకా నియమించలేరని ప్రజల సమస్యలు పెండింగ్‌లోనే ఉంటున్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దోమకొండ ఎస్సై పోస్ట్ కాళీ ఉండడంతో దోమకొండ ఎస్సైగా కొత్త వ్యక్తులను బాధ్యతలు అప్పగించాలని వారు పేర్కొంటున్నారు. దొంగతనాలు మరియు ఇతర కారణాలవల్ల పోలీస్ స్టేషన్ కు వస్తే ఎస్సై లేకపోవడం ఇన్చార్జిగా ఏఎస్ఐ పోలీస్ స్టేషన్ బాధ్యతలు వారికి అప్పజెప్పార లేదా అనే సద్దిగ్ధంలో ఉన్నారు.

# ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు అందించే సేవలు విస్తృత పరచాలి

**నాణ్యమైన ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉంచుకోవాలి**

**డిజిటల్ క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలి**

**పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 06:
మెదక్ జిల్లా కొల్చారం మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విస్తృత పర్యటన చేశారు.అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,ఎరువులు పురుగు మందుల గోడౌన్ పరిశీలన,క్షేత్రస్థాయిలో డిజిటల్ క్రాప్ బుకింగ్ తీరును వ్యవసాయ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నా రు.ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు అందించే సేవలు విస్తృత పరచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కొల్చారం మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి ప్రాథమిక సహకార సంఘం ఎరువుల గోడౌన్ ని తనిఖీ చేశారు.ఎరువులు నాణ్యత, పంట విస్తీర్ణానికి అనుగుణంగా రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచుకోవడం సంబంధిత వివరాలను అధికారులు అడిగి తెలుసుకు న్నారు.అనంతరం వసురం తండాకు సంబంధించి రైతుల పొలాలకు నేరుగా కలెక్టర్ వెళ్లి మండల వ్యవసాయ అధికారుల ద్వారా డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట సర్వే జిల్లాలో పగడ్బందీగా అమలు జరుగుతుందని,పంట డిజిటల్ సర్వేలో ద్వారా పంటల విస్తీర్ణం,పంట దిగుబడి,పంట నష్టం,సంబంధించిన సమగ్ర వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.ఈ సర్వే ద్వారా పంటల ప్రణాళికలు రూపొంది స్తున్నట్లు వివరించారు.దీని కనుగుణంగా పంటలకు సంబంధించిన అవసరాలను గుర్తించవచ్చునని పేర్కొన్నా రు.పంటల సర్వే ద్వారా పంటల సాగుకు సంబంధించి న వివరాలను సేకరించి అంచనా వేయడంలో మండల వ్యవసాయ అధికారులు వారి పనిలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**రోగులకు స్వాంతన కలిగించేలా వైద్యులు సేవలు అందించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోఫిబ్రవరి -06:
సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్.సి.డి. విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు, కిడ్నీ, కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్.సి.డి. క్లినిక్ ద్వారా గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్), రొమ్ము, నోటి క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం, గుండెపోటుకు ఎటువంటి చికిత్స తీసుకోవాలి, వ్యాధి గుర్తింపు వంటి అంశాలపై దృష్టి సారించి పని చేస్తుందని అన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ వార్డు, ఫిజియోథెరపీ, మందులు అందించే గది, క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డు, గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడ ఉండే విధం గా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు పోషకాలతో కూడిన ఆహారం ఇవ్వాలన్నారు. ఆసు పత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆసుపత్రి మొత్తం తిరిగి భవనాలను పరిశీ లించారు. కావాలసిన వసతి ఏర్పాట్లపై పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. హాస్పిటల్ వద్ద ప్రధాన గెట్ ప్రక్కన పార్కింగ్ స్థలం, సఖి కేంద్రం ప్రక్కన విశాలమైన పార్కింగ్‌తో ఇన్, అవుట్ గేట్ల తో నిర్మాణాలకు అధికారులకు కలెక్టర్ మ్యాపింగ్ చూపె ట్టారు. అనంతరం హాస్పిటల్ ప్రాగంణంలో సఖి కేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. కోర్టు కేసుల వివరా లను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ రాంబాబు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూతో కోళ్ల పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**




మహారాష్ట్ర లాతూర్ జిల్లాలో బర్డ్ ఫ్లూ ప్రభలినందున జిల్లాలోని కోళ్ళ పెంపకం దారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కోళ్ళ రైతులకు, పశుసంవర్ధక శాఖ సిబ్బందికి కోళ్లలో వచ్చే వివిధ వ్యాధులు ముఖ్యంగా ఏవియన్ ఇన్ఫ్లుంజ్ గూర్చి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, మహారాష్ట్ర సరహద్దున మన కామారెడ్డి జిల్లా ఉన్నందున జిల్లాలోని కోళ్ళ పెంపకం దారులకు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి అవగాహన సదస్సులను నిర్వహించాలని తెలియజేసారు. వ్యాధి సోకక ముందు నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. చనిపోయిన కోళ్లను దూరంగా పారవే యాలని (ప్రాపర్ డిస్పోజల్) తెలిపారు. వ్యాక్సినేషన్, ఇమ్యూ నిసేషన్ బూస్టర్ వాడాలని తెలిపారు. మహారాష్ట్ర నుండి కోళ్ళ రవాణా జిల్లాలోకి రాకుండా సరిహద్దున చెక్ పోస్టుల్లో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే మండల పశు వైద్యాధికారిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖాధికారి కే. సంజయ్ కుమార్, సహాయ సంచాలకులు శ్రీనివాస్, భాస్కరన్, డాక్టర్ ఆర్.దేవేందర్, పశు వైద్యులు, పారా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి పాలాభిషేకం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన పై మరియు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై తీసుకున్న నిర్ణయాన్ని బీద ప్రజలను ఆదుకోవాలని ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని భారత దేశ మొత్తం స్వాగతిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం జరిపినారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేనిది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒకే సంవత్సరంలో ఇంత గొప్ప ఘనకార్యం చేయడం సాహసించదగ్గ విషయం ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు, ఓబీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, సందీప్, మాజీ కౌన్సిలర్లు షేరు, ప్రసాద్, నర్సింలు, జమీల్, రాజా గౌడ్, పంపరి లక్ష్మణ్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, రామారెడ్డి అధ్యక్షులు బండి ప్రవీణ్ భాస్కర్ కుంట లింగారెడ్డి లక్క పతిని గంగాధర్ సర్వర్ నర్సాగౌడ్ శ్రీధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాలలను వంచించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
స్థానిక %నావీజ% కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ....మాలలు కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని ఓట్లు వేస్తే వంచించిందని,అదే ఓట్లు బిఆర్ఎస్ పార్టీ కి వేసి ఉంటే కెసిఆర్ వర్గీకరణ చేసేటోడు కాదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకున్న మాలలకి మంచి పనిష్మెంట్ ఇచ్చింది అని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, కాంగ్రెస్ పార్టీ ని నమ్మి ఓట్లేసినందుకు మాలలను నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని అన్నారు. గతంలో మాలలని మోసం చేయాలని చూసిన చంద్రబాబునాయుడు కి ఏ గతి
బట్టిందో తెలంగాణ రాష్ట్రంలో భట్టి విక్రమార్కకు, రేవంత్ రెడ్డి కూడా అదే గతి పట్టి పదవిలో లేకుండా పోతారని, మాలల ఉసురు తగిలి కాల గర్భంలో కలిసి పోతారని అన్నారు.మాలల్ని కష్టపెట్టిన ఏ పార్టీ కూడా స్థిరంగా లేదని, మాలల జోలికి వచ్చిన పార్టీ లకు మా మాల ల ఓటు ద్వారా కసి తీసుకుంటామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చి పది సంవత్సరాలు తెలంగాణలో అధికారం లో లేకుండా పోయిందని, ఎస్ సి ల వర్గీకరణ చేసి అసలు నామరూపాలు లేకుండా పోతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశం లో మాల మహానాడు నాయకులు జయరాజు,కనకరాజు, దశమ్ బాబు, శాంత్ రాజు, యేసు, శివ ,బర్ల రామకృష్ణ, శ్యామ్, నాని,జిమ్మి, సామెల్ రాజ్ మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరిపేస్తే చెరిగేది కాదు మంద కృష్ణ మాదిగ పోరాట చరిత్ర

- హైదరాబాదులోని తాజ్ కృష్ణ గ్రాండ్ హోటల్ లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్కతుర్తి ఎమ్మార్పీస్ నాయకులు
- పద్మశ్రీ అవార్డు రావడం, వర్గీకరణ కు ఆమోదం తెలపడం శుభపరిణామం
- ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7 తేదీన వేల గొంతులు లక్షల డబ్బుల ప్రదర్శన వాయిదా పడిన సందర్భంగా హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ గ్రాండ్ హోటల్‌లో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్కతుర్తి ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగను కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ మైస ప్రశాంత్ మాదిగ గడిపే నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీ యూత్ జెండా గద్దె ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



కూకట్ పల్లి ఫిబ్రవరి 6 నీలగిరి వార్త

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ బీసీ కాలనీ యూత్ జెండాగద్దె ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న యూత్ ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా ఎగురవేసే జెండా గద్దెను ధ్వంసం చేయడం మూరు□ల లక్ష్యమని దేశ పతాక జెండాను గౌరవించని దరిద్రులు చేసిన పనిగా ఆయన అభివర్ణించారు ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మానగాని గోపాల్ యూత్ ప్రధాన పిట్టల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



కూకట్ పల్లి ఫిబ్రవరి 6 నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పా ఎవరు కూడా సామజిక న్యాయం చేయలేరు. అని నీరుకుళ్ళ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్నారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నూతన శకం ప్రారభించింది. అని వారు అన్నారు. చరిత్రలో లేని విధంగా బీసీలకు చట్ట బద్దత కల్పించింది అని రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొల్పింది. కాంగ్రెస్ పార్టీ అని కొందరు రాజకీయ ఉనికిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని వారు అన్నారు. స్పష్టమైన నివేదికలను బీసీ కుల గణనలో తేల్చి చెప్పారు. అన్నారు. నీలం రాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సం బరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు ఆర్షం అశోక్ మాజీ ఎంపీటీసీ వరుణ్ గాంధీ మాజీ సర్పంచ్ అక్కల కుమారస్వామి రైతు సంఘం ప్రెసిడెంట్ పిట్టల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనుగోటి సత్యనారాయణ న్యాతకాని ప్రదీప్ ఆర్షం కుమారస్వామి రజక సంఘం అధ్యక్షుడు రాంబాబు శరబంధం పాల్గొన్నారు.

## బీసీ సాధికారిత సంఘం మండల కమిటీల నియామకం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో పొలాస నరేందర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన జిల్లా బీసీ సాధికారిత సంఘం సమావేశంలో రాజన్న సిరిసిల్లా జిల్లాలోని బీసీ సాధికారిత మండల కమిటీలను మండలాల వారిగా మండల అధ్యక్షులను మరియు ప్రధాన కార్యదర్శులను ప్రకటించి వారికి నియామక పత్రాలు అంధజేసి వారినీ మర్యాదపూర్వకంగా రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య సన్మానించారు తదుపరి జరిగిన సమావేశంలో కొండ దేవయ్య మాట్లాడుతూ జిల్లాలో బీసీ సాధికారిత సంఘం పటిష్టవంతంగా ఉండుటకు గాను బీసీలను ఐక్యపరుచుటకు గాను బీసీల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయుటకై జిల్లాలో మండలాల వారిగా మండల అధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను నియమించడం జరిగిందని దేవయ్య అన్నారు రాజన్న సిరిసిల్లా జిల్లాలోనే కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటుగా ఉత్తర తెలంగాణ జిల్లాలలో బీసీ సాధికారిత సంఘంను బలో పే తం చేస్తామని కొండ దేవయ్య అన్నారు జిల్లా బీసీ సాధికారిత సంఘం సమావేశానికి అధ్యక్షత వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా పరంగా ఉపాధి పరంగా మరియు తదితర రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో బీసీ సాధికారిత సంఘం పని చేస్తుందని నరేందర్ అన్నారు బీసీలకు జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు కల్పించాలన్న బీసీలకు రాజ్యాధికారం రావాలన్న రోజు రోజుకు అంతరించి పోతున్న కుల చేతి వృత్తులకు కాపాడుకోవాలన్న బీసీ కులాలకు కులవృత్తుల ద్వార పూర్వ వైభవం రావడం కొరకు బీసీలు ఐక్యంగా శ్రమించాల్సిన అవసరం ఎంతో ఉన్నదనీ ఆ సమయం ఆసన్నమైందని పొలాస నరేందర్ బీసీ సంఘాలకు పిలుపు నిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే పారదర్శకంగా పటిష్టవంతంగా సృజనాత్మకంగా సంపూర్ణంగా జరుగనందున మళ్లీ సర్వే చేయించాలని ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు జగిత్యాల జిల్లా బీసీ సాధికారిత సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలుగా పూడూరు గ్రామానికి చెందిన గాదె శ్రావంతిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసి సన్మానించడం జరిగింది. సమావేశంలో పాల్గొన్నవారు తీగల శేఖర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె శ్రావంతి జగిత్యాల చేను జిల్లా మహిళ అధ్యక్షురాలు గుజ్జెల శివరాం జిల్లా యువత ప్రధాన కార్యదర్శి ఇల్లందు వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి రౌతు స్వప్న సిరిగిరి గాయిత్రి పావని గౌడ్ అనురాధ కుంభం రవీందర్ ఉయ్యాల భూమయ్య చేను హెలపతి తో పాటుగా తదితరులు పాల్గొన్నారు..

## బీసీ కాలనీ యూత్ జెండా గద్దె ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



కూకట్ పల్లి ఫిబ్రవరి 6 నీలగిరి వార్త

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ బీసీ కాలనీ యూత్ జెండాగద్దె ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న యూత్ ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా ఎగురవేసే జెండా గద్దెను ధ్వంసం చేయడం మూరు□ల లక్ష్యమని దేశ పతాక జెండాను గౌరవించని దరిద్రులు చేసిన పనిగా ఆయన అభివర్ణించారు ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మానగాని గోపాల్ యూత్ ప్రధాన పిట్టల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి , బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం



కూకట్ పల్లి ఫిబ్రవరి 6 నీలగిరి వార్త

30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అసెంబ్లీలో ప్రవేశపెట్టి మాదిగల చిరకాల కాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సిఎం రేవంత్ రెడ్డికి ,ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఈర్ల బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపి వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మోట కొండూర్ మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్ ,ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదర్ గౌడ్ ,తండా రంగయ్య వం గల శ్రీశైలం బోట్ల సంజీవ బుగ్గ మహేష్ క్యాసగళ్ల ప్రశాంత్ మల్లేష్, తదితరులు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చందు క్యాసగల్ల తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

### జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 06



మెదక్ జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి 3 వ తేది నుండి 6 వ తేది వరకు సిద్దిపేట్ జిల్లా రాజగోపాల్ పేట్ లో ఉన్న ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది. వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్. సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. అందులో జిల్లా ఎస్పీ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేం దుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని,సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరి చేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయాను కూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారుల ను సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినదించారు. ఈ శిక్షణలో బాగంగా జిల్లా అదనపు ఎస్పీ. ఎస్. మహేందర్, తూప్రాన్ డీఎస్పీ. ఎస్. వెంకట్ రెడ్డి,మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి,డీసీఆర్ బి.ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్,మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్, నాగరాజు,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ శేఖర్ రెడ్డి, అల్లాదుర్గ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేణుక రెడ్డి,తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ, రామాయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్, నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జనారెడ్డి, ఆర్ ఐ.శైలందర్, జిల్లాకు చెందిన ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## బుద్ధిష్టు సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త :

మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ మానవాళిని ప్రేమ హృదయముతో గెలిచిన గౌతమ బుద్ధుని మార్గంలో భారతదేశ నడవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుద్ధుని ఆలోచన విధానంలోనే పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో బుద్ధ వనం ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు సాయం మౌర్య, రాజు, రాజన్న, రాజకుమార్, నరేందర్, జంగం శ్రీశైలం, సంజీవులు, యేసు రత్నం, కిషన్ సాయి, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సేవలో జబర్దస్త్ నటులు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న జబర్ధస్త్ నటులు సుడిగాలి సుదీర్ రామ్ ప్రసాద్ లు నాగిరెడ్డి మండపంలో వారిని ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాన్ని అందజేసిన అర్చకులు రాజన్న ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 23 ఏండ్లకు ఊరిలో అకస్మాత్తుగా ప్రత్యక్షమైన దుండగుడు

- 25 నుండి 30 రైతుల నుండి ధాన్యం సేకరించి చేతులెత్తేసిన మహా ఘనుడు
- 2001 రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి దానికంటే రెట్టింపు ఇస్తానంటూ మోసం
- 23 సంవత్సరాల తర్వాత తన సోదరుడు అకస్మాత్తుగా మరణంతో దొరికిన దొంగ న్యాయం చేయాలంటున్న దండేపల్లి రైతులు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి





ఆకలి తిప్పల కోసం ఏదో దొంగతనాలు చేసి పూటగడుపుతున్నటువంటి వారిని చూస్తాము కానీ కష్ట కాలంలో ఆరు నెలల పాటు పండించినటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్లర్‌తో కుమ్మక్కై 2001 సంవత్సరంలోనే సుమారు 50 లక్షల వరకు 20 నుండి 30 మంది రైతులను మోసం చేసిన చరిత్ర అందులో 23 ఏళ్ల తర్వాత దొరకడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రైతులు .వివరాల్లోకి వెళ్తే మండలంలోని దండేపల్లి గ్రామంలో 2001 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి గిట్టుబాటు ధరకు 200 రూపాయలు అదనంగా కలిపి ఇస్తాను అనడంతో కష్టం చేసిన వాటికి ఫలితం దక్కాలని ఆశతో ఉన్నటువంటి రైతులు అదే దండేపల్లి గ్రామానికి చెందిన చిర్ర మొగిలి అలియాస్ కటిక మొగిలి వృత్తి రీత్యా వ్యాపారాన్ని అడ్డం పెట్టుకొని రైతుల నుండి వడ్ల కొనుగోలు చేసి కంటికి కనపడకుండా ఎవరికి ఆచూకీ తెలియకుండా హైదరాబాద్ మహానగరంలో స్థిరపడి 23 ఏళ్ల తర్వాత తన సోదరుడు అకస్మాత్తుగా మరణించడంతో గుట్టు చప్పుడు కాకుండా అంతక్రియలకు హాజరై హైదరాబాద్ వెళుతున్న క్రమంలో దండేపల్లి శివారులో ఉన్నటువంటి ఆమ్లెట్ విలేజ్ తుర్కపల్లి వద్ద తన కుమారుడు డ్రైవ్ చేస్తున్న క్రమంలో అదుపుతప్పి ప్రమాదం జరగగా 23 ఏళ్ల తర్వాత దొరికినటువంటి ధాన్యం దొంగ చిర్ర మొగిలి జరిగినటువంటి చిన్న యాక్సిడెంట్ లో క్రమంగా రైతులందరూ గమనించి గత 23 సంవత్సరాల క్రితం రైతుల పేరిట ధాన్యాన్ని దొంగిలించినటువంటి చిర్ర మొగిలి కారు అని తెలుసుకోవడంతో రైతులందరూ వెళ్లగా చివరికి తాను నడుపుతున్నటువంటి టీఎస్ 09 ఎఫ్ టీ 9535 కారు ను స్థానిక పోలీస్ స్టేషన్ కు బాధ్యతగా రైతులు అప్పగించడం జరిగింది 23 సంవత్సరాల క్రితం సుమారు 30 మంది రైతుల నుండి మోసగించినటువంటి డబ్బులను క్వింటాల కొద్దీ ఎ ధర అయితే నిర్ణయించుకున్నాడో అప్పటినుండి ఇప్పటి వరకు తిరిగి వడ్డీతో సహా చెల్లించాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేయగా ఇట్టి విషయంపై విచారణ జరిపి రైతులందరికీ న్యాయం చేసి ప్రతి ఒక్క రైతుకు ఆదుకునే విధంగా కృషి చేయాలని ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో దండేపల్లి గ్రామానికి సంబంధించిన వరి ధాన్య దొంగతనముకు పాల్పడినటువంటి చిర్ర మొగిలి పై బాధ్యులందులు ఫిర్యాదు చేయడం జరిగింది.

# సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

హైదరాబాద్‌లోనీ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సీఎల్పీ సమావేశంలోఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీప దాస్‌మున్షి పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మంత్రులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలసి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సటి చంద్రయ్య మృతి బాధాకరం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బహుజన మేధావి డాక్టర్ ఏకల రాజారావు



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గం నేరడు గొమ్ము మండలం పేర్వాల గ్రామానికి చెందిన సటి చంద్రయ్య మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు అన్నారు. గురువారం పేర్వాల గ్రామంలో సటి చంద్రయ్య మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి మేడ సైదులు,. చేపూరి చెన్నయ్య, నంది వెంకటయ్య, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

# ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కుల దురంహాంకార హంతకులను కఠినంగా శిక్షించాలి

- బంటి కుటుంబానికి రక్షణ కల్పించాలి
- ప్రభుత్వం బంటి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి...



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటిని కుల దురం హకార హత్య చెసిన నిందితులను కఠినంగా శిక్షించడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. ఇటీవల కుల దురహంకార హత్యకు గురైన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి కుటుంబాన్ని పరామర్శించడానికి గురువారం నాడు సూర్యాపేటలోని వారి ఇంటికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు కెవిపి ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కులం పేరుతో హత్య గావించబడ్డ బంటి కుటుంబాన్ని నేటి వరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు పరామర్శించకపోవడం సరైనది కాదన్నారు. బంటి హత్య కేసును పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూ డు నెలల్లో సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అరెస్టు చేసి రిమాండ్ చేసిన నిందితులే కాకుండా మరికొంతమంది హస్తం కూడా బంటి హత్యలో ఉందని కుటుంబ సభ్యులు తెలుపుతున్నారని వెంటనే వారిని గుర్తించి అరెస్టు చేయా లని అన్నారు. దళిత యువకుడి హత్య కేసు విషయంలో జిల్లా అధికారులు చిత్తశుద్ధితో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కులం పేరుతో హత్యకు గురైన బంటి కుటుంబానికి అట్రాసిటీ చట్టప్రకారం వర్తించే నష్టపరి హారం కాకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బంటి భార్యా భార్గవికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆరు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించాలని అన్నారు. బంటి ఇంటి వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని తెలి పారు. బంటి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అన్ని దళిత సామాజిక సంఘాలను కలుపుకొని ఉద్యమాలు నిర్వ హిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలవల్ల హస్సేన్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు మాల మహానాడు జిల్లా నాయకులు వీర్జాల వేణు,కట్టా సైదులు కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి, నాయకులు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నీలగిరి వార్త గరిడేపల్లి :

గరిడేపల్లి.. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పాత్రలలో విద్యార్థులు అద్భుతంగా ప్రతిభను కనపరిచారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ , హెచ్.ఎం పి.ఛత్రునాయక్.. రవీందర్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సెల్లార్లు తవ్వి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న బిల్డరు డి.సి సార్ కొద్దిగా పట్టించుకోండి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష హిల్స్ గేట్ నెంబర్ 1 పక్కకు దాదాపు ఒక సంవత్సరం నుంచి సెల్లార్ తవ్వి నత్తనడ కన పనులు సాగాదీస్తున్న ఓ బిల్డర్ మూరు పర్మిషన్ ఎలా ఇచ్చారు అని చుట్టూ ప్రక్కల అపార్టమెంట్ వాసులు, స్థానికులు చందా నగర్ సర్కిల్ ఏసిపి, డి.సి ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ప్రజలకు సంబంధించిన 30 ఫీట్ల రోడ్డు దాదాపు 15 ఫీట్ల వరకు సెల్లార్లోకి పడిపోయిందని పడిపోయిన స్థలంలో డ్రైనేజీ పైపు కూడా ఉందని నిత్యం వేలాదిమంది తిరిగే ఈ రోడ్డులో జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు ముఖ్యంగా ప్రతి రోజు ఉదయం స్కూల్ బస్సులు చిన్న పిల్లలను తీసుకు వెళ్తాయని, చి న్నారి పిల్లల తల్లి దండ్రులు స్కూటీల మీద పిల్లలను స్కూళ్లకు దించి వస్తుంటారు ఇదే రోడ్డు ద్వారా ఎక్కడైతే సెల్లార్లోకి రోడ్డు పడిపోయిందో అక్కడ ఎలాంటి సేఫ్టీ లేదు ఒక పచ్చ బట్ట కట్టినారు తెలియక రోడ్డు ఉందనుకొని వెళ్లినచో బస్సు సెల్లార్ లోకి పడిపోయే అవకాశం ఎంతైనా ఉంది ఎంతో మంది ప్రజలకు ప్రాణహాని జరిగే అవకాశం ఉందీని స్థానికులు తెలిపారు . ఇప్పటికైనా జోనల్ కమిషనర్ తమ కుర్చీని విడిచి ప్రజలలో తిరిగి ఎక్కడైతే ప్రమాదాలు జరిగే అవ కాశం ఉన్న సెల్లార్ లను వెంటనే పూడ్చాలని ప్రజలకు న్యా యం చేయగలరని జోనల్ కమిషనర్‌ని డిమాండ్ చేశారు పక్కనే ఐదం తస్తుల బిల్డింగ్ కూడా ఉంది ఆ



బిల్డింగు ప్రహరీ గోడ కూడా సెల్లార్ లోకి పడిపోయింది ఇట్టి బిల్డింగ్‌కు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున వెంటనే పరిశీలించి బిల్డర్ పైన చర్య తీసుకుని సెల్లార్ ను పూడ్చివేయగలరని కోరుతూ గత మూడు నాలుగు రోజుల క్రితం హైదరాబాదులో సెల్లార్‌లో పడి ముగ్గురు చనిపోయిన విషయం కూడా తమరికి తెలుసు ఇతనికి సెల్లార్ అనుమతులు ఉన్న కానీ సెల్లార్ కు సంబంధించి అతని ప్లాటు చుట్టూ 10 ఫీట్లు వదిలి సెల్లార్ తోవ్వాలి కానీ ఒక ఇంచ్ కూడా వదలకుండా తవ్వాడు. ఇన్ని విధాల నష్టం జరుగుతుంది కాబట్టి ప్రమాదాలు జరగక ముందే ప్రమాదాన్ని పసిగట్టి ప్రమాదం జరగకుండా నిలుపుదల చేసిన వారే న్యాయమైన అధికారి అని ప్రజలు కోరుతున్నారు కావున జోనల్ కమిషనర్ వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు.

# లక్షలాదిగా తరలిరండి.. మీ వాడిగా ఆశీర్వదించండి

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్**

**నా నామినేషన్ కార్యక్రమానికి మీరంతా వచ్చి మీ కుటుంబ సభ్యుడిగా అండగా నిలిచి ఆశీస్సులు అందించండి.**

**డాక్టర్ ప్రసన్న హరికృష్ణ**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

మేధావులు మౌనం వీడాల్సిన సమయం ఇది. ప్రశ్నించే గొంతుకగా, సమస్యలను పరిష్కరింప చేసే సత్తా ఉన్నవాడిగా శుక్రవారం కరీంనగర్ నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నాను.నాకు అండగా నిలిచి మద్దతుగా లక్షలాదిగా తరలి వచ్చి ఆశీర్వదించండి. నా 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలకు ప్రశ్నించే గొంతుకగా సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చాను.ఇప్పటి వరకు మీరందరు అండగా నిలిచి ఆశీర్వదించారు. ఈ నెల 7వ తేది శుక్రవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు నామినేషన్ వేస్తున్నాను. మీరందరు నా వెంట తరలి వచ్చి నాకు అండగా నిలిచి మీ బిడ్డగా, మీ వాడిగా, మీ కుటుంబ సభ్యుడిగా ఆదరించి ఆశీర్వదించగలరు. నా నామినేషన్ ప్రక్రియ కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ నుండి లక్షాలాధిగా తరలివచ్చిన మీఅందరితో కలిసి కోర్టు సర్కిల్, ఆర్ అండ్ బి గెస్ట్‌హౌజ్, తెలంగాణ చౌక్ నుండి ప్రతిమ మల్టీప్లెక్ మీదుగా కరీంనగర్ కలెక్టరేట్‌లో పట్టభద్రుల సాక్షిగా నామినేషన్ వేస్తున్నాను. భ్రష్టుపట్టిన ప్రస్తుత రాజకీయాలను ప్రక్షాళన చేయడానికి మీరు నాకు అండగా ఉన్నరనే ధైర్యంతో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలోకి అడుగుపెట్టిన నన్ను వెంట ఉండి ముందుకు నడిపించాలని మీ అందరికి పేరుపేరున సవినయంగా మనవి చేస్తున్నాను.

# వ్యవసాయరంగం, సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు పెంచాలి



**పల్లె వెంకటరెడ్డి సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి**

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ రంగం,సంక్షేమ రంగాలకు అవసరమైన మేరకు నిధులు కేటాయింపులు పెం చాలని సిపిఐ(ఎం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు.గురువారం జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగాని సంబంధించి ఎరువులు సబ్సిడీ 4 వేల కోట్లు, ఫసల్ భీమా కు 3 వేల కోట్ల రూపాయలు గంత కంటే కోత పెట్టడం సరైంది కాదన్నారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు తగ్గించి, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించే విధంగా బడ్జెట్ ఉందన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. రేపాకుల వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుర్గి బ్రహ్మం,వట్టెపు సైదులు,పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను,తుమ్మకొమ్మ యోన,చిన్నం వీరమల్లు, తురక వీరయ్య,పాశం వెంకటనారాయణ,నర్సింగ్ లింగమ్మ, ఇందిరాల త్రివేణి, శీలం వెంకన్న,ముషిని శంభయ్య, చింత కాయల పర్వతాలు,పాశం వీరబాబు,దుగ్గి వేణు,మీసాల వీరబాబు, గణపవరపు శీను, కిషోర్,ఇంటి తిరుపయ్య పాల్గొన్నారు.

# నిక్షయ్ శివిర్ కార్యక్రమం విజయవంతం

**డా .వేణుగోపాల్ నాయక్**



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

వంద రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వివిధ గ్రా మాల్లో నిర్వహించిన శిబిరాలు విజయవంతం అయినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ తెలియ జేశారు.ఈరోజు వేపల సింగారం గ్రామంలో నిర్వహించిన నీక్షయ్ శివర్ క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఏడు ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో నిర్వ హించిన క్యాంపుల్లో క్షయ వ్యాధి లక్షణాలు కలిగిన అనుమానితులకు మరియు వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు 346 మందికి కల్లెపరీక్షలు నిర్వహించడమే కాక 70 మందికి సైట్ టీబీ టెస్టు, 107 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు, క్షయ వ్యాధి కలిగి పేదలైనటువంటి వారికి త్వరగా కోలుకోవడానికి పోషకాహార నిమిత్తం ఇద్దరు లింగగిరి ఆరోగ్య కేంద్ర ఉద్యోగులు %ఎప్త్రశీ%. పద్మ, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ లు రోగి చికి త్స కాలం ముగిసే వరకు నెలకు 800 రూపాయల విలు వగల నిక్షయ్ మిత్ర కిట్స్‌ను అందించినట్లు తెలిపారు. ఒక క్షయ రోగి మందులు వాడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి నట్లయితే సంవత్సరానికి ఆ ప్రాంతంలో 12 నుంచి 15 మందికి వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు సమీప అరోగ్య సిబ్బంది కి,ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్లు పద్మ, పి .హెచ్ .యన్. నూర్జహాన్, సూపర్ వైజర్ పద్మ,యల్ టి రమేష్, ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ,.యు శ్రీనివాస్, సావిత్రి ,స్వరూప, విజయ్ కుమార్ వెంకన్న మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నాయి: భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



తెలంగాణలో బీసీలకు అన్యాయం చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, రిజర్వేషన్లు అందించే విషయంలో ప్రభుత్వాలు బీసీల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన తప్పుడు తడికగా ఉందని అన్నారు. కుల గణన వెనుకబడిన వర్గాలకు బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు తీరని అన్యాయమే జరుగుతుంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచన చేసుకొని దామాషా పద్ధతిన బీసీలకు అందరికీ న్యాయమైన రిజర్వేషన్లు అందేలా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగితే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని భేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వానికి సూచించారు.

# శ్రీ భక్త మార్కండేయ స్వామి దుర్గామాత దేవాలయానికి విరాళం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో గల శ్రీ దుర్గా మాత ఆలయానికి ప్రముఖ వ్యాపారి కర్నాటి గోవర్ధన్ జ్యోతి గార్ల కుమారుడు కర్నాటి రవికాంత్ స్రవంతి దంపతులు గురువారం దేవాలయానికి సందర్శించి దేవాలయ అభివృద్ధిలో భాగంగా 31,116 రూపాయలను విరాళంగా ప్రకటించి 20వేల రూపాయలను దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గోవర్ధన్ జ్యోతి ,రవి స్రవంతి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఘనంగా డాక్టర్ వేణుధ రెడ్డి జన్మదిన వేడుకలు



కొండ మల్లేపల్లి, జనవరి 6, ( నీలగిరి వార్త ):

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో వేణుధర్ రెడ్డి తన అభిమానులతో కలిసి కేక్ కటింగ్ చేసి తదనంతరం పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కైసర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ వయు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సూర్యాపేట రాడ్ బెండింగ్ యూనియన్ అధ్యక్షులుగా పంతంగి కృష్ణ



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణ రాడ్ బెండింగ్ యూనియన్ అధ్యక్షులుగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పంతంగి కృష్ణ ఎన్నికయ్యారు. గురువారం స్థానిక మిర్చియార్డులో ఓటింగ్ పద్ధతిలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల్లో పంతంగి కృష్ణ 65 ఓట్లతో తమ ప్రత్యర్థి దాసరి నగేష్పా విజయం సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ రాడ్ బెండింగ్ కార్మికుల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి యూనియన్ తరపున పోరాడుతానన్నారు. యూనియన్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం పట్టణంలో భారీ విజయో త్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.వెంకన్న, మెరుగు ప్రశాంత్, ఈదుల సురేష్, వల్లాల జాని, బచ్చలకూరి రవి, ఎస్.కె.గౌస్ పాషా, బద్రి, హుస్సేన్, వీరబాబులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నుల పంపిణీ

**- మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్**





**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర పాఠశాల లో 10%ష్ట్ర% క్లాస్ కు చెందిన 80 మంది స్టూడెంట్స్ కు పరీక్ష ప్యాడ్లు,స్కేళ్లు, పెన్నులను మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్ పి స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాట్లాడుతూ రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని బీద విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్కేళ్లు,పెన్నులు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు వేణారెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ, స్టాఫ్ శ్రీనివాస్ రెడ్డి, సునీత, సుమతి, అరుణాభారతి, మంజుల, ఉపేందర్, విశ్వజ్ఞ చారీ, పుష్ప లీల, మధుసూదన్ రెడ్డి, పెర్సిస్ ప్రిస్కిల్ల, అరుణకుమారి, వెంకటేశ్వర్లు, రాధికా, శ్రీనివాస్, ఉమా, వెంకటేశ్వర్లు, జయప్రద, లక్ష్మి నారాయణ, పూర్వ విద్యార్థులు సంతోష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం మేమున్నాం టీంకు చిన్నారుల పొదుపు సొమ్మును వితరణ





**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**

మీకోసం మేమున్నాం టీం కు చిన్నారుల పొదుపు సొమ్మును వితరణగా అందించిన సంగతి తెలిసిందే... ఈరోజు ఉదయం 10.30 గంటలకు మీకోసం మేమున్నాం టీం సభ్యులు శ్రీ సరస్వతీ విద్యానికేతన్ - తేగడ సందర్శించి - ప్రధానోపాధ్యాయురాలు లిఖిత, పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు ... విద్యార్థినీ విద్యార్థులకు మరియు అధ్యాపక బృందానికి పాఠశాల వార్షిక బహుమతులను మండల విద్యాశాఖాధికారి పరిటాల రమణ చేతుల మీదుగాలి అందజేయడం జరిగింది... అలాగే సంస్థ చైర్మన్ డా, లయన్ నీలి ప్రకాష్ మరియు విశ్రాంత ఉపాధ్యాయులు కొంగూరు నర్సింహారావు ల చేత పాఠశాల ఆవరణలో పండ్ల మొక్కలు నాటించి పాఠశాల యాజమాన్యం ఓ కొత్త సంస్కృతికి తెర లేపారు.. చివరిగా సంస్థ చైర్మన్, మరియు సభ్యులను శాలువాలతో సత్కరించి, పూల మొక్కలను బహుమతులుగా ఇచ్చి పంపడం ఎంతో హర్షదాయకం...

## రంగశాయిపేట వాకర్స్ సొసైటీ సభ్యుల విహారయాత్ర



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం రోజున రంగశాయిపేట వాకర్స్ సొసైటీ సభ్యులు ఐదు రోజులు గోకర్ణం, మురుడేశ్వర్ గోవా విహారయాత్రకు బయలు దేరారు. టూర్‌కు బయలుదేరిన వారిలో సంఘం అధ్యక్షులు బక్కి.రవి, కార్యదర్శి బక్కి. నాగేందర్, కోశాధికారి గుండు.మోహన్, గౌరవ అధ్యక్షులు కుల్ల. వీరస్వామి మరియు సభ్యులు శేర్ల. అనిల్ కుమార్, పోతు. రమేష్, శెంకేషి. రాజేష్,కేదాసి. రాజేష్, జివ్వాజి. సాగర్, గోపాల. కుమారస్వామి, కందికొండ. కుమారస్వామి, గాదె.రవి, సంపత్,కేదాసి. రాజేష్, శంకేశి.నక్కి , తోట. మహేందర్, బజ్జూరి.ప్రభాకర్, శెంకేషి. కిరణ్,పుష్ప,ఎలుగు. ఉపేందర్, తదితరులు వెళ్లారు. ఈ సందర్భంగా శేర్ల. అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఒత్తిడితో జీవించే జీవనంలో కొంత సేదతీరడం, ఒత్తిడి లేని జీవినాన్ని అలవాటు చేసుకోవడం చాలా అవసరం అని అన్నారు. కావున సంవత్సరానికి ఒకసారి అయినా ఇలాంటి విహారయాత్రలకు వెళ్లడం వలన ప్రశాంతమైన జీవనాన్ని పొందవచ్చును అని అన్నారు. ఇంకా కుటుంబ సభ్యులతో కూడా వెళ్ళినట్లయితే ఆనందమైన జీవనాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు.

## క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న విద్యార్థినులకు అభినందనలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సీఎం కప్ ఫుట్ బాల్ పోటీ విజేతలను**

**అభినందించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, నీలగిరి వార్తా బ్యూరోఫిబ్రవరి -06:**

క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ప్రభుత్వ పాఠశాల ల్లో చదివే విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్ ను, కలెక్టరేట్‌లో సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలలో విజేతలైన వివిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు కలిసారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలో విజయం సాధించడం, ఖేలో ఇండియా స్థాయిలో అండర్ 13,15,17 గ్రూప్ లలో రన్నర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించేలా తీర్చిదిద్దిన టీమ్ కోచ్ మాధురీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జరిగే అనేక పోటిలలో సైతం రాణించి మంచి ఫలితాలు సాధించాలని, క్రీడాకారులకూ అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఆదర్శ కుమార్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీలను యధావిధిగా కొనసాగించాలని కోరుకుంటున్నాం

**జై ఆదివాసి జై జై ఆదివాసి ఆలం ఈశ్వర్**

**ఎక్స్ఎంపీటీసీ**

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**



ఇసుక ర్యాంపుల వలన కొన్ని వందల ఆదివాసి గిరిజన కుటుంబాలు లబ్ధి పొందుతున్నరూ, అందరూ కాదు కొందరు బినామీ రేజింగ్ కాంట్రాక్టర్‌ల వలన ఓవర్ లోడింగ్ మరియు క్వారీల్లో పరిమితులకు మించి తవ్వకాలు జరపడం వల్ల గిరిజన సొసైటీలకు చెడ్డ పేరు వస్తుంది, అలాగే కొంతమంది రేసింగ్ కాంట్రాక్టర్లు ఇసుక ర్యాంపులు లు దక్కించుకోవడం కోసం అమాయక గిరిజనులకు వాళ్ళ మధ్య వాళ్ళకే గొడవలు సృష్టించడం వలన కూడా ఇసుక సొసైటీలకు చెడ్డ పేరు వస్తుంది, నిజానికి ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక సొసైటీల వలన గిరిజనుల ఆర్థిక అభివృద్ధి చాలా మెరుగుపడింది, కాకపోతే కొందరు బినామీ రేసింగ్ కాంట్రాక్టర్లు అవినీతి అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఇసుక క్వారీల్లో అక్రమాలకు పాల్పడుతున్నారు, వారి మూలాన అమాయక గిరిజనులు మోసపోయి ఉపాధి కోల్పోతున్నారు,చర్ల మండల పరిధిలో కొందరు మూలాన ఈ అక్రమాలు విచ్చలవిడిగా జరుగుతున్నందున ఇదే నివేదికను అధికారులు ప్రభుత్వానికి పంపడం మూలాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 17 ఇసుక సొసైటీలను తెలంగాణ ప్రభుత్వం నిలిపి వేయమని ఆదేశాలు ఇచ్చింది. దయచేసి తెలంగాణ ప్రభుత్వం ఇసుక క్వారీల్లో జరిగే అక్రమాలను అరికట్టి ఏజెన్సీ ప్రాంతం లో ని ఆదివాసి ఇసుక సొసైటీలను యధావిధిగా కొనసాగిస్తే ఆదివాసి గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది కొందరు రేసింగ్ కాంట్రాక్టర్లు మరియు కొందరు అవినీతి అధికారులు చేసిన తప్పులకు అమాయక ఆదివాసి గిరిజన కుటుంబాలు బలి పశువులు అవుతున్నారు తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇసుక క్వారిలను యధావిధిగా కొనసాగించాలని కోరుకుంటున్నాము.

## ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు: జిల్లా కలెక్టర్

**గ్రౌండ్ లెవెలింగ్ చేసి వెంటనే ఎర్ర మట్టి వేయాలి**

**వర్షపు నీరు నిల్వకుండా డ్రైయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు**

**వివిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో, రఘునాథ పాలెం, :**

ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వివిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఫుట్ బాల్ ప్రాక్టీస్ చేసుకునేందుకు వీలుగా గ్రౌండ్ లెవెలింగ్ చేయడం, ఎర్ర మట్టి వేయడం, ఎటువంటి రాళ్ళు లేకుండా గ్రౌండ్ ను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రౌండ్ లో ఉన్న పెద్ద చెట్లను తొలగించవద్దని, అక్కడ కూర్చోని గేమ్ చూసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి నీరు గ్రౌండ్‌లోకి రాకుండా డ్రైయిన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక అందించాలని అన్నారు. పాత భవనాల డిమాలిషన్‌కు సైతం ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గ్రౌండ్‌కు కాంపౌండ్ వాల్ ఉందని అధికారులు తెలిపారు. గ్రౌండ్‌లో ఫుట్ బాల్ ప్రాక్టీస్ చేసుకునేందుకు వీలుగా అవసరమైన నెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రౌండ్ లెవెలింగ్ చేసి, అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,కోచ్ ఆదర్శ కుమార్, పాల్గొన్నారు.

## కేటీఆర్ తదితర ప్రముఖులతో కలిసి కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్ తదితరులతో భేటీ





**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 6**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుసహచరఎంపీలు కే.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి,మాజీ ఎంపీ బీ.వినోద్ కుమార్,ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తదితర ప్రముఖులతో కలిసి కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ధర్మేంద్ర ప్రధాన్ లతో భేటీ అయ్యారు.ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, రాజ్యసభలో సహచర సభ్యులు సురేష్ రెడ్డి, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి పార్లమెంట్ ఆవరణలో గురువారం మధ్యాహ్నం గడ్కరీ, ధర్మేంద్రలతో భేటీ అయ్యారు.తెలంగాణలో ప్రధానమైన పలు రోడ్లను మరింత విస్తృత పర్చేందుకు, అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే, వారు మానవ వనరుల అభివృద్ధి శాఖ (విద్యా శాఖ) మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో భేటీ అయ్యి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు తెలంగాణకు ఐఐఎంను వెంటనే మంజూరు చేయాలని,పలు త్రిపుల్ ఐటీలు,కొత్తగా ఏర్పడిన జిల్లాలలో నవోదయ పాఠశాలలను నెలకొల్పాలని కోరారు.ఈ సందర్భంగా కేటీఆర్ ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలతో కలిసి కేంద్ర మంత్రులు గడ్కరీ, ధర్మేంద్రలకు పుష్పగుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారి వెంట పార్టీ ప్రముఖులు బాల్క సుమన్, డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, ఆంజనేయలు గౌడ్,వాసుదేవ రెడ్డి తదితరులు ఉన్నారు.బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు చెప్పిన అంశాలు,కోరిన పనుల పట్ల కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారు.

## నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నర్సంపేట నీలగిరి వార్త.**



నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద సందర్శించి ఆసుపత్రి ఆవరణ తో పాటు కళాశాల లెక్చర్ హాల్ హాస్టల్ యందు పర్యటించి వైద్య విద్యార్థులలో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సంబంద అంశాలు తన దృష్టికి రావడం జరిగిందని శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు, హాస్పిటల్ యందు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి పేషెంట్ సేవలు అందించేందుకు చర్యకు చేపడతామని అన్నారు. అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గల డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణ లోకి తెస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టి వి వి పి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన విషయాలతో పాటు వైద్య కళాశాల లో పూర్తి స్థాయిలో చేయాల్సిన ఏర్పాట్ల పై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్ ప్రో.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 6**

ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి (ఉమ్మడి ఖమ్మం జిల్లా) రామోజీ రమేష్, గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా ఇంటెలిజెన్స్ డిఎస్పీ యు. వెంకన్న బాబు, ఇన్స్పెక్టర్లు సిహెచ్. శ్రీనివాసరావు, ప్రసాద రావు, ఏ ఎస్సై శ్రీనివాసరావులు వున్నారు.

## బిగ్ బ్రేకింగ్

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**

ఇసుక మాఫీయా పై సీఎం రేవంత్ ఉక్కుపాదం

భద్రాద్రి జిల్లాలో 17 ఇసుక ర్యాంఫ్‌లు నిలిపివేయాలని సీఎంఓ ఆదేశం?

ఓ మంత్రి అనుచరులకు ఇసుక ర్యాంప్‌లు కట్టబెట్టారని ఆరోపణలు సీఎంవో ఆదేశాల పై రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చలు

## గిరిజన యువతి యువకులకు జాబ్ మేళా

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరు ద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో నేరుగా ఉపాధి కోసం మెడ్ ప్లస్, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు మరియు గిరిజన నిరుద్యోగ యువతకు ఐటిసి ప్రథమం సంస్థ ద్వారా బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణ లను రెండు నెలల ఉచిత భోజన వసతి తో పాటు శిక్షణ ఇప్పించి/స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్హతలు ఎస్ ఎస్ సి, ఇం టర్, డిగ్రీ, డిప్లొమా ఇన్ ఫార్మసీ, డిప్లొమా, పీజీ మరియు బీటెక్ చదివి ఉండవలెనని ఆయన అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకి హాజరు కాగలరని, పూర్తి సమాచారం కొరకు 81 79 92 55 86, 6 3 0 2 6 0 8 9 0 5 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## శక్తి సదన్ కేంద్రంను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి



**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**

విద్యానగర్ కాలనీ, కొత్తగూడెం లో ఉన్న శక్తి సదన్ కేంద్రం ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి గురువారం సందర్శించారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం, ఆహారం, దుస్తులు, వైద్యం, సంరక్షణ వంటి ప్రాథమిక అవసరాల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని న్యాయమూర్తి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మహిళలు, బాలికలకు న్యాయ సహాయం మరియు మార్గదర్శకత్వం కల్పించి వారికి పూర్తి భరోసా కల్పించాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి నిరాధారణకు గురిఅయిన బాలికల సమస్యలను తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం వన్ స్టాప్ సఖి సెంటర్ మరియు చమన్ బస్తి కొత్తగూడెంలో ఉన్న జ్యోతి అనాధాశ్రమంను సందర్శించి అక్కడ వృద్ధులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. కొంత నిత్యవసర సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు, శక్తి సదన్ నిర్వాహకులు, పారాలీగల్ వాలంటీర్ బి. రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ స్టేషన్ ఎక్కడ వున్నాడు, మిగితా సిబ్బంది ఏం విధులు నిర్వహిస్తున్నారో స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ పరిసరాలను సీపీ పరిశీలించారు.

